ప్రజాశక్తి

మంగళవారం 27 డిసెంబర్ 2022 5

అనంతపురం

29న మెగా ఉద్యోగ మేళా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 29వ తేదీ గురువారం నాడు మెగా ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్.ఆనంద్ రాజ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డైకిన్ కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ లు నిర్వహిస్తారని చెప్పారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు డిప్లొమా (మెకానికల్, ప్రొడక్షన్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్స్ట్రుమెంటేషన్) చదివిన వారై ఉండాలన్నారు. 2020వ సంవత్సరం నుండి 2022వ సంవత్సరం మధ్యలో చదివిన వారు మాత్రమే అర్హులన్నారు. వయస్సు 25 సంవత్సరాలకు మించరాదన్నారు. ఎంపికైన వారికి రూ.10 నుంచి రూ.15 వేల వేతనం ఉంటుందన్నారు. జాబ్‌మేళాకు వచ్చే వారు బయో డేటా, సర్టిఫికెట్‌లతో అనంతపురం ప్రభుత్వ పాలిటిక్నిక్ కళాశాల వద్దకు 27వ తేదీ ఉదయం 10 గంటలకు రావాలన్నారు.

నేటి నుంచి సిపిఎం ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి అధికారంలోకి రాకముందు ప్రతి పేదవాడికి తలదాచుకోవడానికి ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీనిచ్చింది. అధికారంలోకి వచ్చాక నవరత్నాల్లోనూ దీన్ని చేర్చింది. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ పేదల సొంతింటి కల మాత్రం సాకారమవలేదు. దశాబ్ధకాలంలో ప్రభుత్వ గుడిసెలు వేసుకని జీవిస్తున్న వారికి కనీసం ఇంటి పట్టానిచ్చిన దాఖలాలూ లేవు. పట్టాల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పేదలు పాదయాత్రను చేపట్టారు. ఈనెల 27 నుంచి ఈనెల 29వ తేదీ వరకు ఈ యాత్ర సాగుతుంది. గుత్తిలో నుంచి ప్రారంభమై అనంతపురం చేరుకుంటుంది. ఈనెల 29వ తేదీన జిల్లా కలెక్టరేట్ ధర్నాకు సిపిఎం పిలుపునిచ్చింది.

మూడేళ్లలో ఎనిమిది శాతమే ఇళ్లు పూర్తి

జిల్లాలో 68,288 ఇళ్లు మంజూరయ్యాయని అధికారులు చెబుతున్నారు. వటిలో ఇప్పటి వరకు 6045 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. మంజూరైన గృహాల్లో ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్లు కేవలం ఎనిమది శాతం మాత్రమే ఉన్నాయి. ఇంకా 26 వేల ఇళ్లు పునాది దశలోనే ఉన్నాయి. పునాది పూర్తయినవి 16 వేలు ఉన్నాయి. పైకప్పు వరకు వచ్చి ఆగిపోయినవి ఐదు వేలు ఇళ్లు ఉన్నాయి. సిమెంటు, స్టీల్ ధరలు విపరీతంగా పెరగడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోలేని పరిస్థితుల్లో లబ్ధిదారులున్నారు. ఇళ్లు కట్టుకోలేని వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది. కాని ఇంత వరకు ఆ దిశగా పనులు చేపట్టలేదు.

ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూపు

ఇళ్ల స్థలాల్లేని పేదలకు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లోపు ఇంటి పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆచరణలో మాత్రం ఇది అమలుకునోచుకోవడం లేదు. జిల్లాలో పెద్దవడుగూరు, పుట్లూరు, గార్లదిన్నె, గుంతకల్లు, అనంతపురం తదితర మండలాల్లో అర్జీలు పెట్టుకున్నా ఇంత వరకు ఇళ్లు ఇవ్వలేదు. అనంతపురం నగరంలో అనేక సంవత్సరాలుగా నివాసముంటున్న శ్రీశ్రీనగర్, నవయుగకాలనీ, అభ్యుదయకాలనీ, దర్గా కొట్టాలు, గణేనాయక్ కాలనీ, గుంతకల్లులో సిఐటియు కాలనీ ఇలా అనేక చోట్ల కొన్ని సంవత్సరాలుగా పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడెసలు వేసుకుని ఉంటున్నారు. వారికి పట్టాలివ్వని అనేక ఏళ్లుగా కోరుతున్నా ఆచరణకు నోచుకోవడంలేదు.

జగన్న కాలనీల్లో కనీస వసతులు కరువే...

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న లేఅవుట్‌లు వేసి పేదలకు ఇంటి స్థలం ఇస్తున్నట్లు ప్రకటించింది. అన్ని వసతులతో స్థలమిస్తున్నామని స్థలంలోనే పట్టాలిచ్చారు. అయితే ఇప్పటికీ ఈ కాలనీల్లో కనీస సౌకర్యమైన తాగునీటి వసతి లేదు. మొదటి విడతలో పది మండలాల్లో 148 లేఅవుట్‌లలో నీటి వసతి కల్పించే పనులు చేపట్టారు.

- ఇళ్లు, ఇంటి పట్టాల కోసం పోరుబాట
- గుత్తి నుంచి ప్రారంభం
- జిల్లాలో సాకారం కాని పేదల సొంతింటి కల

ఇప్పటి 96 లేఅవుట్‌లలో పనులు పూర్తి చేశారు. తక్కినవి పెండింగ్‌లో ఉన్నాయి. ఐదు లేఅవుట్‌లలో అసలు ప్రారంభమే అవలేదు. రెండో విడతల మరో పది మండలాల్లో 68 లేఅవుట్లలో పనులు మంజూరు చేశారు. అందులో ఇప్పటికి పది మాత్రమే పూర్తయ్యాయి. 11 వాటిల్లో అసలు పనులే ప్రారంభమవలేదు. మొత్తం 33 మండలాల్లో 499 లేఅవుట్లు ఉన్నాయి. వీటిల్లో 14 మండలాల్లో 119 లేఅవుట్లలో పూర్తి స్థాయి నీటి సౌకర్యం కల్పించగలిగారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

ఇళ్లు, ఇంటి పట్టాలివ్వాలని కోరుతూ సిపిఎం నేటి నుంచి చేపట్టిన పేదల పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం నాడు గుత్తి నుంచి ప్రారంభమయ్యే ఈయాత్ర ఈనెల 29వ తేదీన అనంతపురం చేరుకుంటుందన్నారు. ఆ రోజు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని చేపట్టిన ఈ కార్యక్రమానికి అందరూ మద్దతు నివ్వాలని కోరారు.

వి.రాంభూపాల్,
సిపిఎం జిల్లా కార్యదర్శి.

అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అర్జీలకు పరిష్కారం చూపుదాం

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వివిధ సమస్యలపై స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నుంచి ప్రజలు వివిధ సమస్యలపై 380 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ నిర్ణీత సమయంలో అర్జీలకు సరైన పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు. కొందరు అధికారులు మొక్కుబడి సమాధానాలు ఇస్తూ అర్జీల రీఓపెనింగ్‌కు కారణమవుతున్నారన్నారు. అర్జీదారుడితో విచారణ అధికారి ఫొటో అప్ లోడ్ చేయాల్సి ఉండగా సంబంధం లేని ఫొటోలను అప్ లోడ్ చేస్తున్నారన్నారు. అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్జీలకు కింది స్థాయి ఉద్యోగులు ఇచ్చే సమాధానాలను ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. రీఓపెన్ అయ్యే అర్జీలలో గతంలో విచారణ చేసిన అధికారి కంటే ఉన్నత అధికారి విచారణ చేపట్టాలనే నిబంధన తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉన్నతాధికారులు గతంలో ఇచ్చిన సమాధానాలు తిరిగి పంపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డీఆర్వో గాయత్రీదేవి, ఆర్డీవో మధుసూదన్, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఆన్సెట్ సీఈవో కేశవ నాయుడుతో పాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బధిర క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

రాష్ట్ర స్థాయి బధిరుల క్రీడా పోటీల్లో సత్తా చాటిన బుక్కరాయసముద్రం ఆర్డీటీ బధిరుల ఉన్నత పాఠశాల విద్యార్థులను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అభినందించారు. డిసెంబరు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన పట్టణం ఏలూరులో నిర్వహించిన బధిర విద్యార్థుల క్రీడా పోటీలలో ఆర్డీటీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు. సోమవారం ఉదయం స్పందన కార్యక్రమం అనంతరం ఛాంపియన్ షిప్ సాధించిన బాలబాలికలతో కలెక్టర్ ముచ్చటించారు. 2023 ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో తప్పక విజయం సాధించాలని, అందుకు అవసరమైన సహకారం అందిస్తామని విద్యార్థులతో కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రసూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, పీఈటీ కష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

బధిర క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్

ఎక్కడ చూసినా చెత్తా చెదారమే..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం కలెక్టరేట్ : నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో రోడ్లు ఉన్నాయని టిడిపి టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నగరంలో 16వ డివిజన్‌లోని రహమత్ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, దేవర్ల మురళి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి, రాష్ట్ర కురబ యాదవ సమన్వయ సభ్యులు శివబాల, మాజీ కార్పొరేటర్‌లు జానకి, రాధాదేవి, శ్రీధర్, రాజారావు, షరీనా, రాష్ట్ర నాయకులు స్వప్న, హసీనా, కూచిహరి, గుర్రం నాగభూషణ, ముక్తియార్, గోపాల్‌గౌడ్, సుధాకర్ యాదవ్, లక్ష్మిప్రసాద్, బోయరాము తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎఎస్ఐ మృతి

రాయదుర్గం : గుమ్మగట్ట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా పనిచేస్తున్న సయ్యద్ మంజూర్ హుస్సేన్ (56) సోమవారం గుండెపోటుతో మరణించారు. ఆదివారం రాత్రి ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఆయన మరోసారి గుండెపోటుకు గురయ్యారు. పరిస్థితి విషమించడంతో ఆయన మరణించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మంజూర్ హుస్సేన్ మృతికి పోలీసు అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

లాయర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం కలెక్టరేట్ : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి బి.శ్యామ్‌సుందర్ ఆవిష్కరించారు. సోమవారం నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తితో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వేణుగోపాల్ కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సౌకర్యాలు కల్పించండి

గుత్తి : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలని రాయలసీమ విమోచన సమితి జిల్లా కన్వీనర్ వై.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సబ్ రిజిస్ట్రార్ గురు ప్రసాద్‌కు రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవన్నారు. మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు.

ఎస్ఎస్ఏ అధికారులను సస్పెండ్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కెజిబివి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా అలసత్వం వహిస్తున్న ఎస్ఎస్ఏ అధికారులను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల జెఏసి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జెఏసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి ధర్నా చేపట్టారు. అనంతరం స్పందన గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, ఎఐఎస్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, వివిఎస్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు హాజరై మాట్లాడారు. కేజీబీవీ పాఠశాలలు సమస్యల నడుమ నడుస్తున్నాయని తెలిపారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పైగా ఫుడ్ పాయిజన్‌కు గురై ప్రాణాపాయం పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. శింగనమల కెజిబివిలో రెండవ సారి ఫుడ్ పాయిజన్ సంఘటన జరిగిందన్నారు. తక్షణమే జిసిడిఒ రెబెకాని సస్పెండ్ చేయాలన్నారు. ఎస్ఎస్ఏ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్, సూర్య కిరణ్, వినోద్, శంకర్, అర్జున్, ఆదర్శ్, చంద్రకాంత్, ఎం.అశోక్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

శింగనమల కెజిబివి పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై బాధ్యులైన సిబ్బందిని, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్న జిసిడిఒ రెబెకాను సస్పెండ్ చేయాలని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేందర్ ప్రసాద్, ఎఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్‌యు నగర అధ్యక్షులు శంకర్, ఎస్టీ, ఎస్టీ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, మాల మహానాడు జై ఓబుల్ రాజు, ఆర్‌సిసి రాష్ట్ర అధ్యక్షులు శివానంద, ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు రామాంజి, అనంత హక్కుల సోమర రాహుల్, ప్రతిభా భారతి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు దుర్మార్గం

సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంతకల్లు

వివిధ కారణాలు చూపి వైసిపి ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, వికలాంగుల పింఛన్లను తొలగించడం దుర్మార్గమని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మండిపడ్డారు. సమాజిక పింఛన్లను తొలగించరాదని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలో సుమారుగా 1100 పింఛన్లు తొలగించడానికి మున్సిపల్ అధికారులు దస్త్రాలు తయారుచేయడం దుర్మార్గం అన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల 30 శాతం పేద ప్రజలకు 300 లకు పైగా యూనిట్లు వచ్చాయన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో 60 శాతం మంది పేదలకు వెయ్యి గజాలకు పైగా స్థలం ఉన్నట్లు చూపిస్తూ, రేషన్ కార్డుల్లో భర్త పేరు ఉందని, వికలాంగులకు పర్సంటేజ్ తక్కువ ఉందని, వృద్ధులకు ఆధార్ కార్డు సరిగా లేదని ఇలా వివిధ కారణాలతో పేదలకు ఇస్తున్న పింఛన్లు తొలగించాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా పేదలకు మంచి జరుగుతుందని అందరూ ఆశించారన్నారు. ఐతే అందుకు భిన్నంగా ఎక్కడ రూ.3 వేలు ఇవ్వాల్సి వస్తుందో అని జగన్‌రెడ్డి కుట్రలు చేసి కేకుకోసి కత్తితో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పింఛన్లు కత్తిరింపులకు పథకం వేశాడన్నారు. ఇప్పటికైనా విద్యుత్, మున్సిపల్ అధికారులు చేసిన తప్పిదాలను గుర్తించి తొలగించిన పింఛన్లను యథావిధిగా కొనసాగించాలని, అర్హులైన పేదలందరికీ కొత్త పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్.భవానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యవర్గ సభ్యులు మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు తిమ్మప్ప రాము నాయక్, ఓబులేసు, షబ్బీర్, అబ్దుల్లా, చరణ్, సుబ్బయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకీ, కిషోర్, కెవిపిఎస్ నాయకులు వీరన్న, వీరాస్వామి, రామయ్య, ఆవాజ్ కమిటీ నాయకులు మస్తాన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కార్మిక రక్షణ భేరి జాతాను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28వ తేదీన హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకు చేపడుతున్న కార్మిక రక్షణ భేరి జాతాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం గణేనాయక్ భవన్‌లో సిఐటియు విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 2 నుంచి 4వ తేది వరకు భీమవరంలో సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక రక్షణ బేరి యాత్ర ఈ నెల 28వ తేదీన హిందూపురం, ఇచ్చాపురం, కుప్పం రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో ప్రారంభమై జనవరి 2వ తేదీ భీమవరం చేరుకుంటాయని తెలిపారు. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, కార్మిక లేబర్ కోడ్‌ను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని, స్కీం వర్కర్‌లందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రక్షణ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు గోపాల్, రామాంజనేయులు, రామిరెడ్డి, నగర అధ్యక్షులు గురురాజు, రెండు కమిటీల కార్యదర్శులు వెంకటనారాయణ, మూర్తుజా, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనరసమ్మ, వరలక్ష్మి, తిరుమలేష్, నగర అధ్యక్షుడు ఎర్రిస్వామి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులను ఆందోళనకు గురిచేయొద్దు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నోటీసులు అందిన పింఛన్ దారులను ఆందోళనకు గురి చేయకుండా వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. అర్హులైన వారిని గుర్తించేందుకు మాత్రమే వెరిఫికేషన్ చేస్తున్నామనే విషయం లబ్ధిదారులకు సౌమ్యంగా, స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పింఛన్‌లు తొలగించడం లేదని, వాస్తవానికి 10,581 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. వృద్ధాప్య పింఛన్లు -3446, వితంతు - 3493, వికలాంగుల పించన్‌లు -2466, చర్మ కళాకారులు- 318, డప్పు కళాకారులు-203, ఏఆర్టీ (హెచ్ఐవీ తదితర రోగాల బాధితులు) - 437, ఒంటరి మహిళలు-63, మత్స్యకారులు-28, కల్లు గీత కార్మికులు-09, ట్రాన్స్ జెండర్లు-05, చేనేత కార్మికులు- 113, మొత్తం- 10,581 పింఛన్‌లు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామ

డిజిటల్ లైబ్రరీలను గ్రౌండింగ్ చేయండి

జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలో డిజిటల్ లైబ్రరీ గ్రౌండింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకూ మండలానికి 6 డిజిటల్ లైబ్రరీలకు మాత్రమే నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని, ఇకనుంచి ప్రతి గ్రామ పంచాయతీలో డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. కాంట్రాక్టర్లను ఎంపిక చేసి ప్రతి లైబ్రరీ గ్రౌండింగ్ చేసేలా చూడాలన్నారు. బిల్లుల విషయంలో గానీ, ఇసుక, స్టీల్ సరఫరాలో గానీ ఎటువంటి సమస్యలు లేవని డిజిటల్ లైబ్రరీలతో పాటూ గ్రామ సచివాలయ భవనాలు, ఆర్బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో ప్రేమ్ చంద్, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఆన్‌సెట్ సీఈవో కేశవ నాయుడు, డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్లు విడుదల చేస్తున్న దృశ్యం

టౌన్‌షిప్ బ్రోచర్లు ఆవిష్కరణ

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామ సమీపంలో ఏర్పాటు కానున్న జగనన్న టౌన్‌షిప్‌కు సంబంధించిన బ్రోచర్లను అనంతపురం నగరంలోని అహుడా కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, అధికారులతో కలిసి బ్రోచర్లను ఆవిష్కరించారు.

ఫార్మా.డీ ఫలితాలు విడుదల

అనంతపురం : అనంతపురం జేఎన్టీయూ పరిధిలో నవంబర్, డిసెంబర్‌లో నిర్వహించిన రెండవ సంవత్సరం అడ్వాన్స్ ఫార్మా.డి సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ డాక్టర్ బి.చంద్రమోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జేఎన్టీయూ వెబ్ సైట్ హెచ్‌టిటిపి:// జెఎన్‌టియుఎరిజల్ట్స్.ఎసి.ఇన్‌ను సంప్రధించాలని కోరారు.

IN THE HIGH COURT OF JUDICATURE
OF ANDHRA PRADESH
AT AMARAVATHI
C.R.P NO.7006 of 2018
1.Hulidepali Negendra Prasad
2.Smt Hulidepalli Lalitha
...Petitioners
Vs
Smt S.Ramathilakam and others
..Respondents
NOTICE RESPONDENTS
No.3,12,14,15,17,18,22,23 AND 25
To
R-3.GANDRAJUPALLIADINARAYANARAO
S/o Late G.Nagaraja Rao, Retired Employee, resident of Door No.23-48-3.High School Street, Punganur Town and Mandal,Chittoor District.
R-12.BATHALAPALLI SARADAMMA,
W/o Late B.Mohan Rao, Retired Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-14.BATHALAPALLI SREEKANTH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-15.BATHALAPALLI MANJUNATH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-17. PAIDIPATI SREEMATHI
W/o Satya Changala Rao, D.No.1-612, Brahmin Street,Tadipatri Road, Bathalapalli Village and Mandal, Ananthapuramu District
R-18.BATHALAPALLI RAMACHANDRA RAO
S/o Late Lakshmikantha Rao, Flat No.102,Rajahamsa Palace, Near A.P.S.R.T.C Bustand, Ananthapuram City and District.
R-22.CHENNASAMUDRAM RAMAMURTHY
S/o Late C.Subbarayappa,Gundugallu Village, via Kolamasanapalle-517432,Punganur Mandal, Chittoor District.
R-23.SMT RAMANNA KASTHURI(DIED)
R-25. SMT. NATTURI RAMADEVI
W/o Late S.Satyanarayana, C/o P.Satya Chengala Rao, D.No.1-612,Brahmin Street, Tadipatri Road,Bathalapalli Village and Mandal,Ananthapuram District.
Sir/Madam
Please take notice that the above CRP No.7006 /2018 filed by the above petitioner challenging the orders of the Lower court i.e Hon'ble IX Addl.District Judge,Chittoor in **I.A.No.86/2018 in O.S.No.38/2015** and same is posted to 05-01-2023 for your appearance. Hence you are hereby informed to appear before the above said court on **05-01-2023 at 10.30 A.M** and file your objections if any, either in person or through an advocate. Otherwise the matter will be heard in your absence.
//BY ORDER OF THE COURT//
Sd/- VANGALA SAILAJA
Advocate for Petitioner
High Court of AP,Vijayawada

IN THE HIGH COURT OF JUDICATURE
OF ANDHRA PRADESH
AT AMARAVATHI
C.R.P NO.2896 of 2018
1.Hulidepali Negendra Prasad
2.Smt Hulidepalli Lalitha
...Petitioners
Vs
Smt S.Ramathilakam and others
..Respondents
NOTICE RESPONDENTS
No.3,12,14,15,17,18,22,23 AND 25
To
R-3.GANDRAJUPALLIADINARAYANARAO
S/o Late G.Nagaraja Rao, Retired Employee, resident of Door No.23-48-3.High School Street, Punganur Town and Mandal,Chittoor District.
R-12.BATHALAPALLI SARADAMMA,
W/o Late B.Mohan Rao, Retired Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-14.BATHALAPALLI SREEKANTH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-15.BATHALAPALLI MANJUNATH
S/o Late B.Mohan Rao, Private Employee, residing at D.No.A/28,Madura Nagar, S.R.Nagar, Hyderabad-38
R-17. PAIDIPATI SREEMATHI
W/o Satya Changala Rao, D.No.1-612, Brahmin Street,Tadipatri Road, Bathalapalli Village and Mandal, Ananthapuramu District
R-18.BATHALAPALLI RAMACHANDRA RAO
S/o Late Lakshmikantha Rao, Flat No.102,Rajahamsa Palace, Near A.P.S.R.T.C Bustand, Ananthapuram City and District.
R-22.CHENNASAMUDRAM RAMAMURTHY
S/o Late C.Subbarayappa,Gundugallu Village, via Kolamasanapalle-517432,Punganur Mandal, Chittoor District.
R-23.SMT RAMANNA KASTHURI(DIED)
R-25. SMT. NATTURI RAMADEVI
W/o Late S.Satyanarayana, C/o P.Satya Chengala Rao, D.No.1-612,Brahmin Street, Tadipatri Road,Bathalapalli Village and Mandal,Ananthapuram District.
Sir/Madam
Please take notice that the above CRP No.2896 /2018 filed by the above petitioner challenging the orders of the Lower court i.e Hon'ble IX Addl.District Judge,Chittoor in **I.A.No.44/2017 in O.S.No.38/2015** and same is posted to 05-01-2023 for your appearance. Hence you are hereby informed to appear before the above said court on **05-01-2023 at 10.30 A.M** and file your objections if any, either in person or through an advocate. Otherwise the matter will be heard in your absence.
//BY ORDER OF THE COURT//
Sd/- VANGALA SAILAJA
Advocate for Petitioner
High Court of AP, Vijayawada

పేదలపై కక్షతోనే పింఛన్ల తొలగింపు

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలోని పేదలపై కక్షతో ప్రభుత్వం రెండు లక్షల మంది నిర్భాగ్యుల సామాజిక పింఛన్లను అన్యాయంగా తొలగిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. పింఛన్ల తొలగింపునకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సాంకేతిక కారణాలతో పేదల పింఛన్లను రద్దు చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. అధికారుల ప్రతిపాదనల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 20 వేలమంది పింఛన్లకు దూరమవుతారన్నారు. ఒక్క రాయదుర్గం పట్టణంలోనే 683 పింఛన్లు తొలగిస్తున్నారన్నారు. పింఛన్ల ద్వారా వృద్ధులకు ఆర్థిక సాయం అందించే బృహత్తర కార్యక్రమానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. పింఛను సొమ్మును రూ.200 నుండి రూ.2 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో 45 ఏళ్లకే మహిళలకు ఫించన్ సౌకర్యం కల్పిస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. పింఛను రూ.3 వేలు చేస్తానని అవ్వాతాతలకు ద్రోహం చేసిన అపకీర్తి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేదలైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల పింఛన్లు తొలగించి వారి గొంతుకోయడానికి ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. టిడిపి హయాం నుంచి పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పంఛన్ల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు అనేక రూపాల్లో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంతు, లాలెప్ప, హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు వెంకటేశులు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బిసిసెల్ అధ్యక్షుడు తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జమీల్ ఖాన్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మల్లీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

పాదయాత్రను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు నిర్మల

ప్రజాశక్తి-గుత్తి

పేదలకు ఇళ్ల పట్టాలు, పక్కా గృహాల నిర్మాణం కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.నిర్మల పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జెడ్. వీరారెడ్డి భవనంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గుత్తి పట్టణంలోని 615 సర్వే నెంబర్ లో 12 ఏళ్ల క్రితం గుడిసెలు వేసుకొని పేదలు నివాసం ఉన్నారని, వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో స్థలాలు ఉన్నవారికి హౌసింగ్ లోను కూడా ఇవ్వలేదన్నారు. పట్టాలు, నివాస గృహాల సాధన కోసం గుత్తి నుంచి అనంతపురం కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టినట్టు చెప్పారు. పాదయాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌తో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. పేదలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, నాయకులు ఎన్.రేణుక, యు.మల్లికార్జున, సి.రమేష్, ఎం.మల్లేష్, ఎస్.మున్నీ, ఎన్.కవిత, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు నార్పలకు శైలజానాథ్ రాక

అనుచరులు, అభిమానుల్లో నూతనోత్సాహం

ప్రజాశక్తి-నార్పల

మాజీ మంత్రి డాక్టరు సాకే శైలజానాథ్ మంగళవారం నార్పల మండల కేంద్రానికి రానున్నారు. 2024 ఎన్నికల్లో ఆయన అధికార లేదా ప్రతిపక్ష ఏదో ఒక పార్టీ తరపున శింగనమల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని ఇటీవల జోరుగా ప్రచారం జరుగుతోంది. పిసిసి అధ్యక్షుడిగా పదవీకాలం ముగిసిన తర్వాత తాను శింగనమల ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని ఇటీవల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శైలజానాథ్ మంగళవారం నార్పలకు రానుండడంతో ఆయన అనుచరులు, అభిమానుల్లో నూతనోత్సాహం నెలకొంది. తాను ఏ పార్టీ తరపున పోటీ చేస్తే బాగుంటుందో గతంలో తనకు సహకారం అందించిన అనుచరులను, కార్యకర్తలను కలిసి శైలజానాథ్ అభిప్రాయ సేకరణ చేస్తారన్న చర్చ జరుగుతోంది. శింగనమల నియోజకవర్గంలో బలమైన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని త్వరలో తెలుగుదేశం పార్టీలోకి తీసుకొస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు స్థానిక నాయకులకు మాట ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆ సమీకరణల్లో భాగంగానే సాకే శైలజానాథ్‌కు శింగనమల నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పడానికి రాష్ట్ర స్థాయి నాయకులు కృషి చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. అందుకే ఇంతవరకు శింగనమల టిడిపి ఇన్‌ఛార్జిగా ఎవరినీ నియమించలేదని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలావుంటే శైలజానాథ్‌కు వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ఉన్న అవినాభావ సంబంధం, జిల్లా వైసిపి నాయకులతో ఉన్న పరిచయాల వల్ల ఆయన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తారన్న ప్రచారమూ సాగుతోంది. ఈ నేపథ్యంలో శైలజానాథ్ నార్పలకు రానుండడం ప్రధాన్యతను సంతరించుకుంది.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే అనంత హెచ్చరిక

ప్రజాశక్తి-అనంతపురం

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. ప్రజలకు సేవచేసే విషయంలో ప్రతి ఒక్కరూ మానవీయకోణంలో ఆలోచన చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని 49వ డివిజన్‌లో కార్పొరేటర్ మునిశేఖర్‌తో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో కలిగిన లబ్ధిని ఆయా కుటుంబాలకు తెలియజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్నారులతో ముచ్చటించారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య లోపాలను గుర్తించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సమస్య ఉందని, కొళాయి వేయలేదని ఓ మహిళ ఎమ్మెల్యే అనంత దృష్టికి తీసుకురావడంతో ఎందుకు కనెక్షన్ ఇవ్వలేదని అధికారులను ఆయన ప్రశ్నించారు. ఓ ఉద్యోగి డబ్బులు కట్టించుకుని పత్తా లేకుండా పోయాడని సదరు మహిళ చెప్పడంతో ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే అనంత ఫోన్‌లో మాట్లాడారు. తక్షణం సమస్య పరిష్కరించి ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్‌లో సచివాలయ ఉద్యోగుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించకపోతే ఎలాగని ప్రశ్నించారు. మీరు ఆఫీస్‌లో కూర్చుని అన్ని పనులు వాలంటీర్లకు చెబితే ఎలాగని అన్నారు. సచివాలయ ఉద్యోగులందరూ ఫీల్డ్‌లో ఉండాలని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో పనులు చేయడానికి రూ.20 లక్షలు కేటాయించారని, ఇతర నిధులు కూడా కేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఒకరిద్దరి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించేది లేదన్నారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మహమ్మద్ గౌస్, పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ

వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ పేర్కొన్నారు. ఉరవకొండలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దార్థ, నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సింహాద్రి, వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి గురించి పెద్ద ఎత్తున చేస్తున్న ప్రచార ఆర్భాటాలు పేపర్లకే పరిమితం అవుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, బాత్‌రూములు, కరెంటు లాంటి మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టళ్లలో సమస్యలు తెలుసుకునేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 23, 24, 25 తేదీలలో హాస్టల్ నిద్ర కార్యాక్రమాలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక సమస్యలను ఎస్ఎఫ్ఐ దృష్టికి తెచ్చారన్నారు. ఆ సమస్యల పరిష్కారం కోసమే ధర్నా చేపట్టామని చెప్పారున. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి హాస్టళ్లల్లో సమస్యలను పరిష్కారించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయకులను కలుపుకుని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం..నెరవేర్చాం..

వైసిపి యువనేత ప్రణయ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎన్నికల ముందు మాట ఇచ్చాం.. ఆ మాటను నిలబెట్టుకుని నెరవేర్చామని ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు యువనేత ప్రణయ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విజయ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ మండలం ఇంద్రావతి గ్రామంలో రూ.3.50 కోట్లతో చేపట్టిన బిటి రోడ్డుకు స్థానిక సర్పంచి సువర్ణ వెంకటేసులు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో పయ్యావుల సోదరులు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తారని విమర్శించారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ తన సొంత పంచాయతీ కౌకుంట్ల పరిధిలో ఉన్న రాంపురం నుంచి రాశేపల్లి, మైలారంపల్లి గ్రామాలకు ఇప్పటివరకు రోడ్లు వేయకుండా కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక, అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి పాలన సాగిస్తున్నారన్నారు. దీంతో టిడిపి అధినేత చంద్రబాబుకు మతిస్థిమితం కోల్పోయి బాదుడే బాదుడు, ఇదేం కర్మ కార్యక్రమాలు చేపట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజా గ్రహానికి గురవుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలలో గెలిపించినా, గెలిపించకపోయినా విశ్వేశ్వరరెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాడన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించుకొని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా విజయ సంకల్ప యాత్ర చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రణయ్‌రెడ్డి

స్పందన సమస్యలకు పరిష్కారం చూపండి : మేయర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

స్పందన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని నగర మేయర్ మొహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమాన్ని మేయర్ వసీం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి సమస్యల ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్పందనలో తమ సమస్యలు తెలియజేస్తే పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో ప్రజలు ఇక్కడికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారు తీసుకువచ్చిన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి ఉంటే ఫిర్యాదుదారులకు స్పష్టంగా ఎందుకు పరిష్కరించలేకపోతున్నామో వివరించాలని సూచించారు. పరిష్కారం అయ్యే సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్, అనిల్‌కుమార్ రెడ్డి, బాబా ఫకృద్దీన్, ఎస్ఈ నాగమోహన్, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కేబుల్ వైర్ల చోరీ దొంగ అరెస్టు

ప్రజాశక్తి-పుట్లూరు

కేబుల్ వైరు చోరీ దొంగను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం దేవరకొండ గ్రామానికి చెందిన సూర్య నారాయణ తాగుడుకు బానిసై సులబంగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో కేబుల్ వైరు దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. అదేవిదంగా గంజాయి వ్యాపారం కూడా చేస్తున్నాడన్నారు. రెండేళ్లగా పుట్లూరు, పెద్దపప్పూరు, ఎల్లనూరు మండలాల్లోని పలు గ్రామాల్లోని రైతుల తోటల్లో స్టార్టర్ పెట్టెల్లోని కేబుల్ వైరు దొంగిలించాడని తెలిపారు. ఇదే క్రమంలో సోమవారం మడ్డిపల్లి గ్రామంలో కేబుల్ వైరు దొంగలించాడన్నారు. ఎల్లుట్ల క్రాస్ వద్ద నిందితున్ని అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద నుండి మోటార్ సైకిల్, రూ.లక్ష విలువజేసే కేబుల్ వైరును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితున్ని విచారించగా ఈ రెండేళ్లలో 120 మంది రైతుల తోటల్లో సుమారు 6 వేల మీటర్ల కేబుల్ వైరును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. తెలిసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిందితుని నుంచి స్వాధీనం చేసుకున్న వైరును రైతులకు తిరిగి అప్పగిస్తామని తెలియజేశారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రానాయక్

ప్రజాశక్తి-అనంతపురం

డీలర్లు, ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి.చంద్రా నాయక్ హెచ్చరించారు. సోమవారం అనంతపురం నగరంలోని హోల్ సేల్ ఎరువుల డీలర్లు సిరుగుప్ప ఆగ్రో ఏజెన్సీ, శ్రీ సుబ్రహ్మణేశ్వర ఫర్టిలైజర్స్ గోదాములను అనంతపురం మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్, సాంకేతిక వ్యవసాయ అధికారి బాలునాయక్‌తో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తనిఖీ చేశారు. గోదాముల్లో ఎరువుల నిల్వలు, లావాదేవీలు రికార్డులను పరిశీలించారు. రాయితీ ఎరువులు డిఎపి, యూరియా, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల అమ్మకం వివరాలను పరిశీలించారు. రైతులకు ప్రతి ఎరువునూ అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎంఆర్‌పి ధరలకు మించి అమ్మినా, కృతిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకోవడమే గాకుండా లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

వైసిపి రాష్ట్ర నాయకులు భరత్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కృషితో విడపనకల్లు మండలంలోని హావళిగి, పాల్తూరు, కరకము క్కల, ఉండబండ, చీకల్గురికి, గాజుల మల్లాపురం, తదితర గ్రామాల్లో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం జరిగిందని వైసిపి రాష్ట్ర నాయకులు భరత్‌రెడ్డి, హావలిగి సర్పంచి గీతమ్మ, ఎంపిటీసీలు కురుబ కళావతి, రాజమ్మ పేర్కొన్నారు. హావలిగిలో నూతనంగా నిర్మించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ స్థలాన్ని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో కలిసి వైసిపి నాయకులు భరత్ రెడ్డి, తదితరులు పరిశీలించారు. హావలిగి గ్రామంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించేందుకు ప్రభుత్వం రూ.7.40 లక్షల నిధులను విడుదల చేసిందన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించడం ద్వారా ఆరు గ్రామాల ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ధనుంజయ గౌడు, పంచాయతీ సెక్రటరీ సురేష్‌బాబు, విఆర్ఓ రవితేజ, వైసిపి నాయకులు రఘురాములు, రాజశేఖర్‌స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన యువజన సంఘం, మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శివప్ప, ధర్మకర్త ముకుంద, రాష్ట్ర ఉపాధ్యక్షులు వసుంధర తదితరుల సమక్షంలో సోమవారం జరిగిన సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులుగా మహేష్, ఉపాధ్యక్షులుగా రాము, ప్రధాన కార్యదర్శిగా రఘు, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా తిప్పేస్వామి, సహాయ కోశాధికారిగా మల్లికార్జున, ప్రచార కార్యదర్శిగా అనిల్‌కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా మండలి అధ్యక్షులుగా వీణ, గౌరవాధ్యక్షులుగా జ్ఞానేశ్వరి, ఉపాధ్యక్షులుగా ఉమా, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా సుమ, కోశాధికారిగా పద్మావతి, పలువురు సలహాదారులు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.

భవిత కేంద్రంలో వైకల్య పరీక్షలు

రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని గుగ్గిరట్టి, వెంకటేశ్వర కాలనీ వద్ద ఉన్న ఆజాద్ ఉర్దూ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ఈనెల 27 నుండి 31వ తేదీ వరకు వికలాంగులకు అంగవైకల్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అనంతపురం సమగ్ర శిక్ష పథకం సమన్వయకర్త సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం పట్టణంతో పాటు గుమ్మగట్ట రాయదుర్గం, బొమ్మనహాల్, కనేకల్, డి.హీరేహాల్ మండలాలకు చెందిన 6 నుండి 15 సంవత్సరాల వయసు గల వికలాంగులు ఇక్కడ వైకల్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షల అనంతరం వారికి తగిన ఉపకరణాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించాలని కోరారు.

వెంకన్నకు వెండి పాదాలు వితరణ

నార్పల : నార్పల మండల కేంద్రంలోని తిక్కయ్యస్వామి దేవాలయ ఆవరణంలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, స్వాతిలతా రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి కుమారులు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి లు వెండి పాదాలు, చేతులను సోమవారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి గవ్వల శ్రీరాములు, వేదాంతం మోహన్, తుంపెర పక్కీరారెడ్డి, పెద్దిరెడ్డి, తీగల నారాయణరెడ్డి తిక్కయ్యస్వామి ఆలయ ధర్మకర్త గవ్వల సుబ్బయ్య, ఎరపరెడ్డి మన్నిల శివయ్య, చికెన్ గోపాల్, బాలనాగ బాలకృష్ణ, శ్రీనివాసులు, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులకు నోటీసులు

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో నిరుపేదలైన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు సంబంధించిన దాదాపు 230 మంది పింఛన్లు తొలంగించేందుకు లబ్ధిదారులకు నోటీసులు జారీచేశారని సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్ తెలిపారు. ఆత్మకూరు-1 గ్రామ సచివాలయం పరిధిలో 24, ఆత్మకూరు-2. సచివాలయ పరిధిలో 35, పడమటి యాలేరులో 34, ముట్టాల గ్రామంలో 27, మదిగుబ్బలో 15, పంపనూరులో 12, తలుపూరులో 18, తోపుదుర్తిలో 15, బ్రాహ్మణ యాలేరులో 18 మంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారన్నారు. పింఛన్ల తొలగింపును వెంటనే ఉపసంహ రించుకోవాలని, లేనిపక్షంలో ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

బొమ్మనహాల్ : మండలంలో 200 మంది పించన్లు తొలగింపునకు సదరు లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఒ షకీలా బేగం తెలిపారు. ఎక్కువ భూమిని కలిగివున్న, ఇన్‌కంటాక్స్ కడుతున్న, నాలుగు చక్రాల వాహనాలు కలిగివున్న వారి సమాచారం సేకరించి వారి పింఛన్ల తొలగింపునకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. శ్రీదరగట్ట గ్రామములో 31 మంది పింఛనుదారులకు, ఉద్దేహాల్‌లో 35 మందికి, గుంతకల్ గ్రామంలో 10 మందికి, నేమకల్లు గ్రామంలో ఏడు, గోవిందవాడలో 22, కళ్లదేవనహళ్లిలో 8, గోనేహాలులో రెండు, లింగదాలలో 13, బొమ్మనహాల్‌లో 15 మందికి నోటీసులు ఇచ్చామన్నారు.

బ్రహ్మసముద్రం : మండల వ్యాప్తంగా 176 మంది పించను లబ్ధిదారులకు నోటీసులు అందజేసినట్లు ఎంపీడీవో వెంకట నాయుడు, ఏవో నందకిషోర్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. నోటీసులు అందుకున్న లబ్ధిదారులు ఈనెల ఆఖరులోగా ఆయా సచివాలయాల్లో ధ్రువీకరణ పత్రాలతో వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు.